క్లుప్తంగా

ఘనంగా ప్రతిష్ఠాపనోత్సవాలు



పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

సోంపేట: పట్టణంలోని రమా లక్ష్మీసమేత సత్యనారాయణ స్వామి దేవాలయ ప్రతిష్ఠాపన మహోత్సవ పూజా కార్యక్రమాలు నాలుగో రోజు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. స్వామి వారి విగ్రహాలకు పుష్పాధివాసం తదితర పూజా కార్యక్రమాలు చేశారు. భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు.

ఓటు హక్కు వినియోగించుకుందాం



కవిటి: బెజ్జిపుట్టుగలో ఓటరు చైతన్య ర్యాలీలో మహిళలు

కవిటి: రాబోయే ఎన్నికల్లో మన భవిష్యత్తుకు మంచి మార్గాన్ని చూపి సంక్షేమం అభివృద్ధికి దిక్సూచీలా నిలిచిన అభ్యర్థుల్ని గెలిపించుకునేందుకు మనమంతా ఓటుహక్కును వినియోగించుకుందామని మహిళా ఓటర్లు నినదించారు. కవిటి మండల మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో జగతి, బెజ్జిపుట్టుగ, సహలాలపుట్టుగ గ్రామ సచివాలయాల పరిధిలో ఓటరు చైతన్య ర్యాలీ, మానవహారాలు నిర్వహించారు. డబ్బు, మద్యం, కానుకలకు అమ్ముడుపోకుండా చక్కని సంక్షేమ పథకాలతో మనల్ని అభివృద్ధి బాటలో నడిపించే నాయకులను ఎన్నుకోవాలన్నారు.

ఓటు విలువ తెలుసుకో..!



ఎం.తోటూరులో ర్యాలీ నిర్వహిస్తున్న మహిళలు

ఇచ్ఛాపురం రూరల్: 'ఓటు విలువ తెలుసుకో.. నీ తలరాతను మార్చుకో' అంటూ మహిళలు పెద్ద ఎత్తున నినదించారు. వైఎస్సార్ క్రాంతి పథం ఆధ్వర్యంలో శుక్రవారం ఎం.తోటూరు, తేలుకుంచి గ్రామాల్లో ఓటు హక్కు ఆవశ్యకతను వివరిస్తూ మానవ హారం, ర్యాలీలు నిర్వహించారు. అర్హులంతా ఓటు హక్కును వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు.

కార్పొరేట్లకు కొమ్ముకాస్తున్న కేంద్రం

ఇచ్ఛాపురం: కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్పొరేట్ సంస్థలకు కొమ్ముకాస్తోందని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పేడాడ పరమేశ్వరరావు అన్నారు. కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ కో–ఆర్డినేటర్ మాసుపత్రి చక్రవర్తి ఆధ్వర్యంలో శుక్రవారం ఇచ్ఛాపురం పట్టణంలోని జామీయా మసీదు వీధిలో పార్టీ కార్యాలయాన్ని పేడాడ ప్రారంభించారు. కార్యక్రమంలో పీసీసీ జనరల్ సెక్రటరీ సనపల అన్నాజీ, నాయకులు అలీమ్‌ఖాన్, తులసిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

'ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించాలి'

శ్రీకాకుళం న్యూకాలనీ: ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని ఎస్టీయూ ఉపాధ్యాయ సంఘ రాష్ట్ర అధ్యక్షులు సాయిశ్రీనివాస్ కోరారు. ఎస్టీయూ జిల్లాశాఖ కార్యవర్గ సమావేశం శుక్రవారం ఆ సంఘ జిల్లా అధ్యక్షుడు ఎస్‌వీ రమణమూర్తి అధ్యక్షతన శ్రీకాకుళంలో జరిగింది. ఈ సందర్భంగా సాయిశ్రీనివాస్ మాట్లాడుతూ జీఓ 117 వల్ల ప్రభుత్వ విద్యారంగం పూర్తిగా నిర్వీర్యమైందన్నారు. ప్లస్ టు పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు ఎఫ్ఆర్ 22(బి) మేరకు వేతన స్థిరీకరణకు అవకాశం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఎస్టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు రఘునాథరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టే విద్యాపరమైన సంస్కరణలు విద్యను పేద, బడుగు, బలహీన, మధ్యతరగతి వర్గాల ప్రజలకు దగ్గర చేసేవిగా ఉన్నాయని.. అయితే అధికారులు అనుసరిస్తున్న వైఖరి సరికాదన్నారు. జిల్లా అధ్యక్షుడు ఎస్వీ రమణమూర్తి మాట్లాడుతు జేఎల్స్‌గా అర్హులైన స్కూల్ అసిస్టెంట్లకు అవకాశం కల్పించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి తమ్మినాయుడు, ఆర్థిక కార్యదర్శి రామకృష్ణ, జిల్లా కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

సంక్షేమ పాలనకే పట్టంకట్టండి



కంచిలి :బురదపాడులో ఉపాధి వేతనదారులను కలిసి వస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి పిరియా విజయ, పార్టీ నేతలు



బురదపాడులో టీడీపీ కార్యకర్త వంక పాపయ్యకు పార్టీ కండువా వేసి వైఎస్సార్ సీపీలోకి ఆహ్వానిస్తున్న విజయ



వజ్రపుకొత్తూరు: పొల్లాడలో ప్రచారం నిర్వహిస్తున్న నందిగాం ఎంపీపీ శ్రీరామమూర్తి



సంతబొమ్మాళి: దివ్యాంగుడితో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్



మందస: గిరిజన గ్రామాల్లో ప్రచారం నిర్వహిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు



టెక్కలి: లింగాలవలసలో ప్రచారం నిర్వహిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

కంచిలి: రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఇచ్ఛాపురం అసెంబ్లీ అభ్యర్థి పిరియా విజయ పిలుపునిచ్చారు. కంచిలి మండలం పురుషోత్తపురం పంచాయతీ బురదపాడు, నువాగడ గ్రామాల్లో శుక్రవారం ఇంటింటి ప్రచారం చేపట్టారు. ఉపాధి పనులు జరుగుతున్న ప్రదేశానికి వెళ్లి కష్టసుఖాలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఎంపీపీ పైల దేవదాస్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు వజ్జ మృత్యుంజయరావు, మండల జేసీఎస్ కన్వీనర్ కొణపల సురేష్, లడ్డుకేశవ పాత్రో, యారడి ఆనందరావు, దుర్గాసి ధర్మారావు, పురుషోత్తపురం సర్పంచ్ పైల తులసి, నువాగడ సర్పంచ్ సబితా గొమాంగో, బొగాబెణి సర్పంచ్ గణప సింహాచలం తదితరులు పాల్గొన్నారు. అనంతరం పురుషోత్తపురం పంచాయతీ పరిధి బురదపాడు గ్రామానికి చెందిన టీడీపీ కార్యకర్త వంక పాపయ్య కుటుంబం విజయ సమక్షంలో వైఎస్సార్ సీపీలో చేరారు.

సంతబొమ్మాళి: రానున్న ఎన్నికల్లో ఫ్యాను గుర్తుపై ఓటు వేసి ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా పేరాడ తిలక్‌ను అఖండ మెజార్టీతో గెలిపించాలని ఎమ్మెల్సీ, టెక్కలి ఎమ్మెల్యే అభ్యర్థి దువ్వాడ శ్రీనివాస్ కోరారు. సంతబొమ్మాళి పంచాయతీ శివరాంపురంలో శుక్రవారం ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ పాల వసంతరెడ్డి, ఎంపీపీ మెరుగు రాజేశ్వరి, పీఏసీఎస్ చైర్మన్ కెల్లి జగన్నాయకులు, సర్పంచ్ కె.లక్ష్మి, ఎంపీటీసీలు దూబ లక్ష్మి, సిమ్మ రవణమ్మ, వైఎస్సార్‌సీపీ నాయకులు కె.సతీష్, ఎస్.రామిరెడ్డి, పి.రవికుమార్‌రెడ్డి, ఎం.అప్పారావు, నక్క భీమారావు, పి.రామకృష్ణ, బి.మోహన్‌రెడ్డి, మార్పు నాగభూషణరావు, జె.బాబూరావు, పి.శ్రీనివాస్‌రెడ్డి, కొన్న శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

మందస: మండలంలోని గిరిజన గ్రామాల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు శుక్రవారం ప్రచారం నిర్వహించారు. కొండలోగాం సర్పంచ్ సవర రోజా ఆధ్వర్యంలో జెడ్పీటీసీ సవర చంద్రమ్మ, ఎంపీటీసీ సవర ఢిల్లేశ్వరి, నాయకులు కలిసి రామరాయి, చాపరాయి, గడూరు, గోపిటూరు, కొయ్యాడూరు, జన్నివీధి ఇంద్రాడివీధి, చింతచెట్టువీధి, టబాగాం తదితర గ్రామాల్లో ఇంటింటికి వెళ్లి కరపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో టంగరాపుట్టి సర్పంచ్ సవర నవిత, క్లస్టర్ ఇన్‌చార్జి సవర డొంబురు, వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ నాయకులు సవర ఢిల్లేశ్వరరావు, నాగేశ్వర బృందావన్, గాడు కురా, అగ్గున్న శివకుమార్, నందు, నాగేశ్వర జయరాం, సవర రాము, భాస్కరరావు, ఈశ్వరరావు, సృజన, వాసు పాల్గొన్నారు.

టెక్కలి: మండలంలోని లింగాలవలస పంచాయతీలో జేసీఎస్ ఇన్‌చార్జి ఎస్.మోహన్ ఆధ్వర్యంలో వైఎస్సార్‌సీపీ నాయకులు ప్రచారాలు నిర్వహించారు. రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి ఎమ్మెల్యే అభ్యర్థి దువ్వాడ శ్రీనివాస్, ఎంపీ అభ్యర్థి పేరాడ తిలక్‌ను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎస్.ఉమాపతి, ఆర్.శ్రీరామ్మూర్తి, ఆర్.లక్ష్మినారాయణ, ఎ.శ్యామ్, శ్రీను పాల్గొన్నారు.

వజ్రపుకొత్తూరు: సంక్షేమ పాలన కొనసాగాలంటే ఫ్యాన్ గుర్తుకు ఓటేసి ఎమ్మెల్యే మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు, ఎంపీగా పేరాడ తిలక్‌ను గెలిపించాలని వైఎస్సార్‌సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు పాలిన శ్రీనివాసరావు కోరారు. అనంతగిరి పంచాయతీలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి తమ్మినేని శాంతారావు, సర్పంచ్ కాటకాన మల్లేశ్వరరావు, మరడగ భాస్కరరావు ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కొత్తపేట పంచాయతీలో మండల ప్రత్యేక ఆహ్వానితుడు ఉప్పరపల్లి ఉదయ్‌కుమార్, సర్పంచ్ అంబటి శ్రీను, క్లస్టర్ ఇన్‌చార్జి దున్న బాలరాజు, చింత హేమారావు తదితరులు ఇంటింటా ప్రచారం చేసి ఫ్యాన్ గుర్తుకు ఓటేయాలని కోరారు. కార్యక్రమంలో కొమరల్తాడ సర్పంచ్ చింత రాజు, పాతటెక్కలి సర్పంచ్ టి.సుశీల, పార్టీ మండల మహిళా విభాగం అధ్యక్షురాలు గంగెట్ల గున్నమ్మ, సైనూరు సర్పంచ్ అట్టాడ గోవిందరావు, ఉరిటి కామేశ్వరారావు పాల్గొన్నారు.

పలాస: మంత్రి సీదిరి అప్పలరాజును మరోసారి గెలిపించాలని పలాస పీఏసీఎస్ అధ్యక్షుడు పైల చిట్టిబాబు కోరారు. పలాస మండలం గరుడఖండి పంచాయతీలో శుక్రవారం ఇంటింటా ప్రచారం చేపట్టారు. కార్యక్రమంలో మండల కమిటీ నాయకులు ఉంగ సాయికృష్ణ, చింతాడ మాధవరావు, దువ్వా రవి, జి.మోహనరావు, దంతం వైకుంఠరావు, బొత్స షన్ముఖరావు, బొత్స రాజేశ్వరి, శంకరరావు తదితరులు పాల్గొన్నారు.

ఇచ్ఛాపురం: మున్సిపాలిటీ పరిధిలోని 1, 2 వార్డుల్లో పురుషోత్తపురంలో శుక్రవారం మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజలక్ష్మి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్యే అభ్యర్థి పిరియా విజయ, ఎంపీ అభ్యర్థి పేరాడ తిలక్‌లను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో రెడ్డిక కార్పొరేషన్ చైర్మన్ దుక్క లోకేశ్వరరావు, క్రిస్టియన్ మైనారిటీ సెల్ జిల్లా అధ్యక్షుడు ప్రత్తి అన్వేష్, చాత్తాద శ్రీవైష్ణవ కార్పొరేషన్ డైరెక్టర్ రాంజీ, పార్టీ పట్టణ అధ్యక్షుడు ప్రకాశరావు పట్నాయక్, కౌన్సిలర్లు సుగ్గు ప్రేమ్‌కుమార్, చాట్ల పుష్ప, పల్లంటి మధుమూర్తి, ముఖ్యనేతలు పిలక సంతు, పిలక విజయ్, రామ్మూర్తి, దక్కత లోకనాథం, గాంధీ, టెంక లోకేష్ పాల్గొన్నారు.

కాశీబుగ్గ: పలాస–కాశీబుగ్గ మున్సిపాలిటీలోని 25వ వార్డులోకౌన్సిలర్ బోర చంద్రకళ ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు.



వజ్రపుకొత్తూరు: కొత్తపేటలో ప్రచారం నిర్వహిస్తున్న వైఎస్సార్‌సీపీ నేతలు



వజ్రపుకొత్తూరు రూరల్: గడూరులో ఇంటింటా ప్రచారం చేస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు



పలాస: గరుడఖండి పంచాయితీలో ప్రచారం చేస్తున్న వైసార్ సీపీ నాయకులు



ఇచ్ఛాపురం: పురుషోత్తపురంలో ప్రచారం నిర్వహిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజలక్ష్మి, పార్టీనేతలు



కాశీబుగ్గ: 25వ వార్డులో ప్రచారం నిర్వహిస్తున్న బోర చంద్రకళ

భూ యాజమాన్య హక్కుల చట్టాన్ని రద్దు చేయాలి



శాసనాంలో నిరసన తెలియజేస్తున్న సీపీఐ నేతలు

కంచిలి: గ్రామాల్లో బీడు భూములను రెక్కల కష్టంతో పొలాలుగా మార్చి తరతరాలుగా సాగు చేసుకుంటున్నారని, ఆ భూములను కాజేయడానికి గ్రామాల్లో ఉన్న పెత్తందారులు ప్రయత్నం చేస్తున్నారని, దీని కోసం రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన భూ యాజమాన్య హక్కుల చట్టాన్ని వాడుకుంటున్న నేపథ్యంలో ఈ చట్టన్ని రద్దు చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి చాపర వెంకటరమణ డిమాండ్ చేశారు. మండలంలోని శాసనాం గ్రామంలో శుక్రవారం సీపీఐ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు సాలిన నారాయణస్వామి, మండల పార్టీ కన్వీనర్ అయినింటి లోకనాథం, సత్యనాయక్, చంద్రశేఖర్ ప్రధాన్, పూర్ణనాయక్ ప్రధాన్, దున్ను ప్రధాన్, సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

నిరుపేదకు ఆర్థిక సాయం



సీతమ్మకు నగదు అందిస్తున్న గల్ఫ్ ఫౌండేషన్ సభ్యులు

ఇచ్ఛాపురం రూరల్: మండలం కేదారిపురం గ్రామానికి చెందిన జీరు సీతమ్మ కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతోంది. ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న ఆమె కష్టాన్ని చూసిన కేదారిపురం గల్ఫ్ ఫౌండేషన్ సభ్యులు శుక్రవారం ఆమెను పరామర్శించి రూ.20 వేల నగదు అందజేశారు.

వైఎస్సార్ సీపీలో యువత చేరిక



మంత్రి సీదిరి అప్పలరాజు సమక్షంలో వైఎస్సార్ సీపీలో చేరిన యువకులు

మందస: హంసరాళి పంచాయతీ చికిడిగాం, టుబ్బూరు, కొయిటాసాయి గ్రామాలకు చెందిన పలువురు యువకులు శుక్రవారం మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు సమక్షంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీ సచివాలయం కన్వీనర్ నాగేశ్వర జయరాం ఆధ్వర్యంలో సవర మంగుళో, ఖగేశ్, ముకుంద, సవర శంకర్, పింటూగౌడ్, డుంకురు శ్యాం, బృందాగౌడ్, అరుణ్‌నాయక్, అలేక్, ఉమ, పూర్ణ తదితరులు టీడీపీ నుంచి వైఎస్సార్ సీపీలో చేరారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సవర చంద్రమ్మ, క్లస్టర్ ఇన్‌చార్జి సవర డొంబురు, నాగేశ్వర బృందావన్, అగ్గున్న శివకుమార్ పాల్గొన్నారు.

శాంతిభద్రతలపై దృష్టి సారించాలి



పోలీస్ అధికారులతో మాట్లాడుతున్న ఆర్‌ఓ సుదర్శన్‌దొర

ఇచ్ఛాపురం రూరల్: సార్వత్రిక ఎన్నికల దృష్ట్యా నియోజకవర్గంలో శాంతిభద్రతలపై పోలీస్ శాఖ ప్రత్యేక దృష్టి సారించాలని ఇచ్ఛాపురం నియోజకవర్గ ఎన్నికల అధికారి బి.సుదర్శన్ దొర అన్నారు. శుక్రవారం తహసీల్దార్ కార్యాలయంలోని తన చాంబర్‌లో ఇచ్ఛాపురం, కవిటి మండలం, పట్టణ పోలీస్ శాఖాధికారులతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. నియోజకవర్గంలో 85 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించామని చెప్పారు. మద్యం, మాదక ద్రవ్యాలు, ఇతరత్రా నిషేధిత వస్తువులు సరఫరా కాకుండా పురుషోత్తపురం, కేదారిపురం, అంపురం, టి.బరంపురం ఆంధ్రా–ఒడిశా సరిహద్దు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన చెక్‌పోస్టులను తనిఖీ చేస్తుండాలన్నారు. సమావేశంలో సీఐ టి.ఇమ్మాన్యువల్ రాజు, ఎస్ఐలు లక్ష్మణరావు, సత్యనారాయణ, రాము పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ గెలుపే లక్ష్యం



నాయకులకు, కార్యకర్తలకు నమస్కరిస్తున్న దువ్వాడ శ్రీనివాస్

కోటబొమ్మాళి: మే 13న జరగనున్న ఎన్నికల్లో టెక్కలి టీడీపీ బరిలో ఉన్న కింజరాపు అచ్చెన్నాయుడు ఓటమే మనందరి లక్ష్యమని, అందుకు ప్రతి నాయకుడు, కార్యకర్త సమష్టిగా కృషి చేయాలని టెక్కలి వైఎస్సార్ సీపీ అభ్యర్థి దువ్వాడ శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం కోటబొమ్మాళిలోని పార్టీ కార్యాలయంలో తనను కలిసిన నాయకులు, కార్యకర్తలతో దువ్వాడ సమీక్షించారు. ఐదేళ్ల వైఎస్సార్ సీపీ ప్రభుత్వ పాలనలో జరిగిన మంచిని గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. ప్రతి ఇంటికీ వెళ్లి మేలును వివరించాలని కోరారు. రానున్న 45 రోజులూ యజ్ఞంలా భావించి పార్టీ గెలుపునకు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో పీఏసీఎస్ అధ్యక్షుడు బాడాన మురళీధర్, మండల ప్రత్యేక ఆహ్వానితులు రోణంకి మల్లేశ్వరరావు, మండల పార్టీ కన్వీనర్ నూక సత్యరాజు, సర్పంచ్ కాల్ల సంజీవరావు, వైస్ ఎంపీపీ బోయిన నాగేశ్వరరావు, ఎంపీటీసీలు దుక్క లోకేష్, బొడ్డు చెంచులు, జేసీఎస్ మండల ఇన్‌చార్జి జి.నాగభూషణరావు, నాయకులు దుక్క రామకృష్ణ, సుంకరి జనార్దన, పేడాడ వెంకటరావు, కోత చిన్నారావు తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో గుడ్ ఫ్రైడే

క్రైస్తవులు గుడ్ ఫ్రైడేను భక్తిశ్రద్ధలతో జరుపుకొన్నారు. చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. శుభశుక్రవారం ప్రాముఖ్యతను పాస్టర్లు వివరించారు. ప్రతిఒక్కరూ సన్మార్గంలో నడవాలని, తోటి వారికి సాయపడాలని కోరారు. కార్యక్రమాల్లో అధిక సంఖ్యలో క్రైస్తవ ఆరాధకులు పాల్గొన్నారు.

– సాక్షి నెట్‌వర్క్



ఇచ్ఛాపురం: ఆంధ్రా బాప్టిస్ట్ చర్చిలో ప్రార్థనలు నిర్వహిస్తున్న పాస్టర్ ప్రవీణ్



సోంపేట: ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిస్తున్న క్రైస్తవులు



ఇచ్ఛాపురం రూరల్: ఈదుపురం చర్చిలో మాట్లాడుతున్న క్రిస్టియన్ మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు ప్రత్తి అన్వేష్



టెక్కలి: టెక్కలిలో ర్యాలీ నిర్వహిస్తున్న క్రైస్తవులు



సోంపేట: కొర్లాంలో జె.సి.హోలీ చర్చిలో క్రీస్తు సందేశాన్ని వినిపిస్తున్న సంఘకాపరి రెవ జాన్‌డేవిడ్



కాశీబుగ్గ: చినబాడాం క్రిస్టియన్ ప్రేయర్ టెంపుల్ వద్ద శిలువ ఆకారంలో క్రైస్తవులు

శరవేగంగా ఫ్లై ఓవర్ పనులు



నిర్మాణంలో ఉన్న ఫ్లై ఓవర్

కాశీబుగ్గ: పలాస–కాశీబుగ్గ మున్సిపాలిటీలో అత్యంత రద్దీగా ఉండే ప్రాంతాల్లో కాశీబుగ్గ–చిన బాడాం వైపు వెళ్లే పాత జాతీయ రహదారి ఒకటి. రైళ్ల రాకపోకలతో ఎప్పటికప్పుడు ఇక్కడి ఎల్‌సీ గేటు (177/8 ఎల్‌సీ నంబర్ 373) వేస్తుండటంతో ఇరువైపులా వాహనాలు బారులు తీరుతుంటాయి. దీంతో అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి ఫ్లై ఓవర్ బ్రిడ్జి మంజూరు చేశారు. 2009లో పనులు ప్రారంభమయ్యాయి. అయితే కొంతమంది స్థానిక నాయకులు, కొందరు స్థానికులకు నష్ట పరిహారం అందకపోవడం తదితర కారణాలతో వంతెన పనులు నిలిచిపోయాయి. తర్వాత వచ్చిన పాలకులు పట్టించుకోవడం మానేశారు. ప్రస్తుత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దృష్టికి మంత్రి సీదిరి అప్పలరాజు వంతెన విషయం తెలియజేయడంతో రూ.18కోట్లు మంజూరు చేశారు. నిర్వాసితులకు పలాస రెవెన్యూ పరిధిలో నెమలికొండ ప్రాంతంలో స్థలాలను కేటాయించడమే కాకుండా రూ.28.93 కోట్లు నిధులు విడుదల చేశారు. ప్రస్తుతం పనులు శరవేగంగా జరుగుతుండటంతో వాహనచోదకులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.